
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 02 సెప్టెంబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 203


ఉద్యోగులపై

## ఉక్కుపాదమేంటి జగన్ రెడ్డీ!



- హామీలు నెరవేర్చమంటే నిర్బంధాలెందుకు?
- వారేమైనా ఉగ్రవాదులా... ఏమిటీ నియంతృత్వం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

5

బల్క్‌డ్రగ్ పార్కు

## ప్రతిపాదనను విరమించండి!



- దీనివల్ల రైతులు, మత్స్యకారులకు తీరనినష్టం
- కేంద్రానికి మండలి ప్రతిపక్ష నేత యనమల లేఖ

5



సంక్షేమానికి శ్రీకారం చుట్టింది

# తెలుగుదేశమే!

- అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందితే సంతోషిస్తా!
- ప్రతిపనీ జనం గుర్తుపెట్టుకోవాలని కోరుకోను
- రాష్ట్రవిభజన కంటే జగన్ విధ్వంసం వల్లే అధిక నష్టం!
- అమరావతితో సహా అన్ని వ్యవస్థలనూ నాశనం చేశారు
- రాజకీయం వేరు...అభివృద్ధివేరు... నాది అదే ఫార్ములా
- రాష్ట్రంకోసం పనిచేసి పార్టీపరంగా, వ్యక్తిగతంగా నష్టపోయాం
- ముఖ్యమంత్రి పదవిచేపట్టి 27 ఏళ్లయిన సందర్భంగా చంద్రన్న మనోగతం



1995 తొలి సారి సీఎంగా..



నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా...

(చైతన్య రథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమేనని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక రెట్టింపు సంక్షేమన్ని ప్రజలకు అందిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర విభజనవల్ల జరిగిన నష్టం కంటే ఇప్పుడు జగన్ విధ్వంసక పాలన వల్ల ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరితే తాను సంతోషిస్తానని, తాను చేసినవన్నీ జనం గుర్తు పెట్టుకోవాలని కోరుకోనని చెప్పారు. చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 27 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన పాలనా అనుభవాలను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో పంచుకున్నారు. తమ హయాంలో అమరావతిలో చేపట్టిన పనులు, వచ్చిన సంస్థలను కొనసాగించినా ఈపాటికే ఉత్తమ ఫలితాలు వచ్చేవని అన్నారు. చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

4

• జాతీయం

విశ్వాస పరీక్షలో నెగ్గిన కేజ్రీవాల్

## ఐఐటీ డిగ్రీ - నిశానుల మధ్య పోరు!



6

• అంతర్జాతీయం


భారత టూరిస్ట్ గర్భిణీ మృతికి బాధ్యత వహిస్తూ..

## పోర్చుగల్ ఆరోగ్యమంత్రి రాజీనామా



7

# మహాపురుషుడి మైలురాళ్లు



## గాలేరు-నగరి

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో
2.60 లక్షల ఎకరాలను
సస్యశ్యామలం చేస్తూ
5 లక్షల మందికి త్రాగునీరు
అందించడం కోసం
"గాలేరు-నగరి" ప్రాజెక్ట్ రూపకల్పన చేసి
రైతు బాంధవుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్


## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### జనరల్ సెక్రటరీ...

ఆగస్టు సంక్షోభంలో తన శ్రమకి
గుర్తింపుగా జనవరి 1986లో పార్టీ
జనరల్ సెక్రటరీగా అన్న గారిచే
నియమితులయ్యారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్






# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 06-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, రాజాం
హామీ : చేనేత కార్మికులకు చేయూతనిచ్చేలా పథకాలను ప్రవేశపెడతా

81

95% హామీల అమలు అంటే ఇదేనా?

## చేనేతకు చేయూత



నేడు

మూడేళ్లలో ఒక్క పథకం కూడా ప్రవేశ పెట్టలేదు. గతంలో ఉన్న పథకాలు కూడా రద్దు చేశారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## పోసానిని పరామర్శించిన చంద్రబాబు

అమరావతి: ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకుని విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లును తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించారు. గురువారం ఉదయం తాడేపల్లిలోని పోసాని నివాసానికి వెళ్లిన చంద్రబాబు... ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని తిరిగి దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.



# ఉద్యోగులపై ఉక్కుపాదమేంటి జగన్ రెడ్డీ!

- హామీలు నెరవేర్చమంటే నిర్బంధాలెందుకు?
- వారేమైనా ఉగ్రవాదులా... ఏమిటీ నియంతృత్వం?
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అమరావతి: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చాలని ఉద్యోగులు డిమాండ్ చేయడమే దేశద్రోహంగా సీపీఎస్ ఉద్యోగుల ఉద్యమంపై ఉక్కుపాదం మోపడం దారుణమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఖండిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... అడ్డగోలుగా హామీలిచ్చి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఉద్యోగుల డిమాండ్ల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వారంలోగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ని రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ని తిరిగి ప్రారంభిస్తానని మీరు ఇచ్చిన హామీని నెరవేర్చమంటే సీఎం జగన్‌రెడ్డి అభద్రతాభావంతో వ్యవహరిస్తున్నారు. జగన్‌రెడ్డి సీఎం అయి మూడేళ్ల గడిచి నాలుగో ఏడాదిలోకి వచ్చినా తమకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఉద్యోగులు నిరసనల బాట పడితే, వారిని ఉగ్రవాదుల్లా అరెస్టు చేయించి సీఎం తన ఫ్యాక్షన్ బుద్ధిని బయటపెట్టుకున్నారని లోకేష్ ఆరోపించారు. న్యాయమైన డిమాండ్ల సాధనకి శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కుని హరించడం ముమ్మాటికీ నియంతృత్వ పోకడేనని విమర్శించారు. సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్లతో ఏపీసీపీఎస్ఈఏ సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో శాంతియుత నిరసనలకి పిలుపునిస్తే... 99 శాతం మంది ఉద్యోగులపై బైండోవర్లు, ముందస్తు నిర్బంధం, అక్రమ అరెస్టులు చేయడం నిరంకుశపాలనకి పరాకాష్టగా మారిందన్నారు. పోలీసుల వేధింపులు, బెదిరింపులు, బాండ్లు రాయించుకోవడంతో తీవ్ర ఆందోళనకి గురైన ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 11కి వాయిదా వేసుకున్నా... కక్ష కట్టినట్టు పోలీసులు సోదాల పేరిట భయకంపితులు చేయడం చాలా దారుణమని నారా లోకేష్ ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు వుంటాయని ఉద్యోగుల కుటుంబసభ్యులని బెదిరించే స్థితికి జగన్‌రెడ్డి దిగజారిపోవడం సర్కారు పతనానికి సంకేతమని హెచ్చరించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకి సాగుతున్న శాంతియుత ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి సర్కారు ఉద్యోగులు, ఉద్యోగసంఘ నేతలపై పెట్టిన అక్రమ కేసులు, బైండోవర్లు అన్నీ బేషరతుగా ఎత్తేయాలన్నారు. ఉద్యోగులకి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లోకేష్ ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఆర్థిక నేరాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన జగన్ రెడ్డి!

- నాడు అభివృద్ధిలో నెం.1...నేడు నేరాల్లో నెం.1
- అరాచకపాలనకు అద్దంపడుతున్న ఎన్సీఆర్బీ నివేదిక
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమరావతి: జగన్ రెడ్డి విధ్వంసపాలన రాష్ట్రాన్ని దుష్పలితాలు వస్తున్నాయి. నేరాలు-ఘోరాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడంలో ఆయనే ఏ1 అని మరోసారి నిరూపించుకున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. తాజాగా విడుదలైన ఎన్ సీఆర్ బి నివేదికలో రాష్ట్రం ముందువరుసలో ఉండటంపై లోకేష్ స్పందించారు. ఆర్థికనేరాలలో అరెస్టై 32 సీబీఐ, ఈడీ, క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న మీ మూడేళ్ల పాలనలో ఆర్థికనేరాల కేసులు 92735 పెంచడం మీ ప్రతిభకి నిదర్శనం. పర్యావరణ నిబంధనలు అతిక్రమించిన కేసులు 2019లో 188 నమోదు కాగా, మీ బ్రాండ్ డిజిట్ 420 కేసులకి చేర్చిన మీ ఘనతని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఓ రికార్డుగా గుర్తించింది. 2021లో దేశవ్యాప్తంగా 76 దేశద్రోహం కేసులు నమోదైతే, అందులో 29 దేశద్రోహం కేసులు నమోదు చేసి మీరు నెంబర్‌వన్‌గా నిలిచారు. అధికదర్పం, అరాచకపాలన, విధ్వంసం భరించలేక కడుపుమండి సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారందరిపైనా జగన్ పీనల్ కోడ్ వాడి దేశద్రోహం కేసులు బనాయించారు. విజనరీ చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ అయితే, ప్రిజనరీ జగన్‌రెడ్డి గారి పాలనలో నేరాల్లో నెంబర్‌వన్ అయ్యిందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు వెల్లడించాయని లోకేష్ పేర్కొన్నారు.



## విఘ్నేశ్వరునికి చంద్రన్న పూజలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆవరణలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని విగ్రహానికి తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం కేంద్ర కార్యాలయానికి చేరుకున్న చంద్రబాబునాయుడు కొబ్బరి కాయ కొట్టి గణనాథుని ప్రార్థించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించి చంద్రన్నకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు టీడీపీ జనార్దన్, అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జాతీయం

NATIONAL NEWS

# ఐఐటి డిగ్రీ - నిశానుల మధ్య పోరు!



- గుజరాత్‌లో ఆప్ బలం 4శాతం పెరిగింది
- బిజెపిపై విరుచుకుపడిన కేజ్రీవాల్
- విశ్వాసపరీక్షలో ఏకపక్షంగా విజయం

న్యూఢిల్లీ: ఐఐటి డిగ్రీ, చదువుకోని నిశానుల మధ్య ప్రస్తుతం పోరు కొనసాగుతోందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస పరీక్షకు ముందు కేజ్రీవాల్ అసెంబ్లీలో మాట్లాడుతూ... "నేను సాధారణ వ్యక్తిని, సామాన్య, మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడిని. నేను ఐఐటిలో మెకానికల్ ఇంజనీరింగ్ చేసాను. ఉన్నత విద్యద్వారా నాకు లభించిన అవకాశం వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయిలో ఉన్నాను" అని ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రసంగంలో పేర్కొన్నారు. "నా పిల్లలిద్దరూ ఐఐటిలో చదివారు. భారతదేశంలోని ప్రతి బిడ్డకు నా పిల్లలకు అదే విధమైన విద్య అందించాలనేది నా కల. నేను పొందిన నాణ్యమైన విద్య" అని అతను చెప్పారు.

బిజెపికి ప్రత్యామ్నాయంగా ఆప్‌ని సూచిస్తూ, జాతీయ స్థాయిలో ప్రస్తుతం రెండు పార్టీలు మాత్రమే ఉన్నాయన్న కేజ్రీవాల్..."కట్టర్ ఇమాందర్ (హార్డ్ కోర్ నిజాయితీ) పార్టీ ఒకటైతే...కట్టర్ బీమాన్ (కఠినమైన అవినీతి) పార్టీ మరొకటి అని అన్నారు. పూర్తిగా అవినీతిమయమైన పార్టీలో విద్యా వంతులు లేరు. కఠినమైన నిజాయితీగల' పార్టీలో మంచి విద్యార్హత. నిజమైన ఐఐటి డిగ్రీలు ఉన్నవారు ఉన్నారని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేల కొనుగోలులో గుర్రపు పం దాల తరహా బేరానికి తెరలేపిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వారు 20 నుంచి 50 కోట్లు ఖర్చు చేస్తున్నారు. నేను పాఠశాలలు, ఆసు పత్రులను నిర్మించాలనుకోవడమే తప్పా? అని ప్రశ్నించారు.

**విశ్వాస తీర్మానంలో నెగ్గిన కేజ్రీవాల్**

ఢిల్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంలో కేజ్రీవాల్ ఘనవిజయం సాధించారు. మొత్తం 70మంది సభ్యులుగల అసెంబ్లీలో ఆప్ కు 62మంది సభ్యులకు గాను 59మంది హాజరుకాగా, ఐదుగురు బిజెపి ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. ఆప్ కు అనుకూలంగా 58మంది సభ్యులు ఓటువేశారు (స్పీకర్ మినహా). గైర్హాజరైన ముగ్గురి ఆప్ ఎమ్మెల్యేల్లో ఇద్దరు విదేశాల్లో ఉండగా, మూడో వ్యక్తి సత్యేందర్ జైన్ జైలులో ఉన్నారు. దీంతో కేజ్రీవాల్ సునాయాసంగా విశ్వాస తీర్మానంలో నెగ్గారు. తన ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఆప్ ఎమ్మెల్యేలకు లంచం ఇవ్వడానికి బీజేపీ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

**సిసోడియాపై కేసుతో పెరిగిన ఆప్ ఓట్లశాతం**

డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాపై సీబీఐ దాడుల తర్వాత గుజరాత్‌లో తమ పార్టీ ఓట్ల శాతం 4 శాతం పెరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. సిసోడియాను సిబిఐ అరెస్టు చేస్తే తమ బలం మరో రెండుశాతం పెరుగుతుందని కేజ్రీవాల్ తెలిపారు. "సిసోడియాపై సిబిఐ దాడి చేసింది, అతని గ్రామానికి వెళ్లి అతని బ్యాంకు లాకర్‌ను శోధించింది. సిబిఐ వ్యక్తులు అతనికి వ్యతిరేకంగా ఏమీ కనుగొనలేదని చెప్పారు. అయితే అతనిని అరెస్టు చేయాలని వారిపై ఒత్తిడి చేస్తున్నారు" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని దెబ్బతీయడానికి మోదీ కుట్రపన్నారని కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు.

"సిసోడియాను రెండుసార్లు అరెస్టుచేస్తే మేము గుజరాత్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు" అని కేజ్రీవాల్ అన్నప్పుడు ఆప్ సభ్యులు బల్లలు చరిచి హర్షధ్వానాలు చేశారు. "ఆపరేషన్ కమలం విఫలమవుతుందని నిరూపించడానికి మేము ఈ రోజు ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చాం. మా ఎమ్మెల్యేలు ఎవరూ పక్షకు మారలేదు" అని కేజ్రీవాల్ అన్నారు.

# పంజాబ్ లో పత్తిరైతుల పంట పండింది!

- రూ.9,500లు పలుకుతున్న క్వింటాలు ధర
- దేశీయ పత్తిపరిశ్రమకు మంచిరోజులు
- కలిసివస్తున్న అంతర్జాతీయ పరిణామాలు



బటిండా: వరుస తెగుళ్ల దాడులను ఎదుర్కొంటూ పంటను కాపాడుకుంటూ వస్తున్న పంజాబ్ పత్తిరైతులకు శ్రమకు తగ్గ ఫలితం లభిస్తోంది. ఈ ఏడాది పంజాబ్‌లో పత్తిధరలు ఆశాజనకంగా ఉన్నాయి. కొత్త పత్తి పంట నెమ్మదిగా మండీలకు చేరుకోవడం ప్రారంభించింది. 27.5 - 28.5ఎంఎం ప్రధాన రకం క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 6,280 కాగా, ప్రస్తుతం మార్కెట్ లో రూ.9,500 పైగా పలుకుతోంది.

మార్కెట్ పరిశీలకుల అంచనా ప్రకారం పత్తిమార్కెట్ ఆశాజనకంగా ఉండటానికి వివిధ రకాల కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా సాగు విస్తీర్ణం తగ్గడం, తెల్లదోమ తెగులు దాడి, జూలైలో అధిక వర్షం కారణంగా దిగుబడులు తగ్గడం ప్రభావం చూపాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని బతికిన పంటకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తున్నట్లు భావిస్తున్నారు. పాకిస్తాన్ కాటన్ జిన్నర్స్ అసోసియేషన్ అంచనా ప్రకారం పొరుగు దేశంలో అధిక వర్షాల కారణంగా 40శాతం పత్తి పంట దెబ్బతింది. దీనికితోడు చైనాలోని జిన్‌జియాంగ్ ఉత్పత్తులను యుఎస్ బహిష్కరించింది. మునుపటి సంవత్సరంతో పోల్చితే చైనానుంచి దిగుమతులు 3.7% తగ్గాయి. చైనా నుండి యుఎస్ పత్తి దిగుమతులు 21.5% వద్ద ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో భారతదేశం నుంచి దిగుమతుల పరిమాణం 16.5% నుండి 19.2%కి పెరిగింది.

పంజాబ్‌లో 2.48 లక్షల హెక్టార్లలో (6.20 లక్షల ఎకరాలు) పత్తి సాగైంది. అందులో 20,000 హెక్టార్లు (50,000 ఎకరాలు) తెగుళ్ల దాడి, వర్షం కారణంగా దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ తెలిపింది. హర్యానాలో 6.20 లక్షల హెక్టార్లలో, రాజస్థాన్‌లో 7.65 లక్షల హెక్టార్లలో పత్తిని వేశారు. మొత్తం మూడు రాష్ట్రాల్లో 16.43 లక్షల హెక్టార్లలో పత్తిపంట వేశారు. పంట జీవించి ఉన్న ప్రాంతంలో రైతులు మంచి రాబడిని పొందుతారని ఒక అధికారి తెలిపారు. జిన్‌జియాంగ్ నుంచి పంటను బహిష్కరించిన తర్వాత చైనా నుంచి అమెరికా దిగుమతులు తగ్గాయి. ఐది చైనాలో మొత్తం పత్తిలో దాదాపు సగంగా ఉంది. అంతర్జాతీయంగా నెలకొన్న తాజా పరిణామాలు భారత పత్తిరైతులకు ఆశాజనకంగా మారాయి. కానీ ఉక్రెయిన్‌లో యుద్ధం, ఐరోపాలో పరిస్థితులు అనుకూలించని కారణంగా ఫినిష్డ్ గూడ్స్ కు డిమాండ్ తక్కువగా ఉంది. ఈ కారణంగా భారతీయ టెక్స్‌టైల్ పరిశ్రమ అనుకున్నంత ఉత్సాహంగా లేదు. ఐనప్పటికీ ఉన్నప్పటికీ పత్తి రైతులకు ఎక్కువ రాబడిని ఇస్తుందని ఆశిస్తున్నట్లు ఇండియన్ కాటన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మహేష్ శారద పేర్కొన్నారు.




### భారత టూరిస్ట్ గర్భిణి మృతికి బాధ్యత వహిస్తూ..

# పోర్చుగల్ ఆరోగ్యమంత్రి రాజీనామా

లిస్బన్: అత్యవసర ప్రసూతి సేవలను తాత్కాలికంగా మూసివేయాలన్న నిర్ణయం నేపథ్యంలో ఆసుపత్రుల మధ్య బదిలీ సమయంలో సమన్వయలోపం కారణంగా భారతీయ గర్భిణీ స్త్రీ మరణించడానికి బాధ్యత వహిస్తూ పోర్చుగల్ ఆరోగ్యమంత్రి మార్తా టెమిడో రాజీనామా చేశారు.

మంగళవారం ఏకవాక్యంలో టెమిడో తమ రాజీనామా లేఖను ప్రధానికి సమర్పిస్తూ "ఈ పదవిలో కొనసాగే పరిస్థితులు, అర్హత తనకు లేవు" అని పేర్కొన్నారు. లిస్బన్‌లో భారతీయ టూరిస్ట్ గర్భిణీ మృతి చెందిన వార్త తెలియగానే ఐదు గంటల తర్వాత ఆమె రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నియోనాటాలజీ విభాగంలో బెడ్లు ఖాళీ లేకపోవడంతో ఒక భారతీయ గర్భిణీ మహిళ మంగళవారం డి శాంటా మారియా హాస్పిటల్ నుంచి సావో ఫ్రాన్సిస్కో జేవియర్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె పరిస్థితి విషమించడంతో మంగళవారం ఆమె మరణించింది. వారసుడిని ఎన్నుకునే వరకు మార్తా టెమిడో పదవిలో కొనసాగుతారు.



సెప్టెంబరు 15న షెడ్యూల్ చేయబడిన మంత్రి మండలి ద్వారా వారసుడిని తప్పనిసరిగా ఆమోదించాలి. రాష్ట్ర కార్యదర్శులు ఆంటోనియో లాసెర్డా సేల్స్, మరియా డి ఫాతిమా ఫోన్సెకా కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుంచి వైదొలిగారు.

### శ్రీలంకకు 2.9 బిలియన్ల డాలర్ల

# ఐఎంఎఫ్ రుణం

### ఇరుపక్షాల నడుమ కుదిరిన ఒప్పందం

కొలంబో: ఆర్థికంగా అతలాకుతలమై, తీవ్ర నష్టం రుణ ఎదుర్కొంటున్న ద్వీప దేశం శ్రీలంకకు ఎట్టకేలకు ఆర్థిక చేయూత లభించింది. 2.9 బిలియన్ల డాలర్ల రుణం ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ముందుకొచ్చింది. ఈ మేరకు ఐ.ఎం.ఎఫ్ తో శ్రీలంక సిబ్బంది-స్థాయి ఒప్పందం కుదుర్చుకుంది. శ్రీలంక ఆర్థిక అవసరాలకు మద్దతుగా 48 నెలల కాలానికి రూ.23 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి గురువారం కొలంబోలో ప్రకటించింది. వ్యాఫండ్-సపోర్టెడ్ ప్రోగ్రామ్ ఫర్ శ్రీలంకలో భాగంగా ద్వీపదేశానికి స్థూల ఆర్థిక స్థిరత్వంతో పాటు రుణ స్థిరత్వాన్ని పునరుద్ధరించడం, అవినీతిని అరికట్టి శ్రీలంక వృద్ధి సామర్థ్యం పెంచే నిర్మాణాత్మక సంస్కరణలను వేగవంతం చేయడమే లక్ష్యమని ద్రవ్యనిధి తెలిపింది. ఐఎంఎఫ్ ప్రతినిధి బృందం కొలంబోలో విలేకరులతో మాట్లాడుతూ... దేశ ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు రుణదాతల నుంచి రుణ ఉపశమనం కల్పించి బహుపాక్షిక భాగస్వాముల నుంచి అదనపు ఆర్థిక సహాయం అందేలా చూస్తామని చెప్పారు. శ్రీలంక రుణదాతల్లో అంతర్జాతీయ సావరిన్ బాండ్ హోల్డర్లు ఉన్నారు. వీరిలో చైనా, జపాన్, ఇండియాతో పాటు బహుపాక్షిక ఏజెన్సీలు కూడా ఉన్నాయి. ద్రవ్యనిధి రుణం మంజూరు చేసేముందు శ్రీలంక రుణదాతలతో సహకార ఒప్పందం చేసుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేయడం చాలా కీలకమని ఐఎంఎఫ్ అధికారులు తెలిపారు.



### బైడెన్ ఇన్ఫ్రా అడ్వయిజరీ కౌన్సిల్లో..

# ఇద్దరు భారతీయ అమెరికన్లు



న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్‌లో ఇద్దరు భారతీయ-అమెరికన్లను నియమించారు. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కౌన్సిల్ లో భారతీయ-అమెరికన్లు మను అస్థానా, మధు బెరివాల్‌లను నియమిస్తున్నట్లు బైడెన్ ప్రకటించారు. నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్ (NIAC) దేశం యొక్క కీలకమైన మౌలిక సదుపాయాల రంగాలలో భద్రత, భౌతిక, సైబర్ రిస్క్‌లను ఎలా తగ్గించాలి, స్థితిస్థాపకతను మెరుగుపరచడం గురించి అడ్వయిజరీ కౌన్సిల్ వైట్ హౌస్‌కి సలహా ఇస్తుంది. NIACకి బుధవారం ప్రకటించిన 28మంది వ్యక్తులు బ్యాంకింగ్, ఫైనాన్స్, రవాణా, ఇంధనం, నీరు, ఆనకట్టలు, రక్షణ, కమ్యూనికేషన్స్, సమాచార సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ సేవలు, ఆహారం, వ్యవసాయం, ప్రభుత్వంతో సహా విస్తృత శ్రేణి రంగాల్లో లోతైన అనుభవం ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు నాయకత్వం వహిస్తున్నారు.

ఉత్తర అమెరికాలోని అతిపెద్ద పవర్ గ్రిడ్, ప్రపంచంలోని అతిపెద్ద విద్యుత్ మార్కెట్లలో ఒక సంస్థను అస్థానా పర్యవేక్షిస్తున్నారు. "అస్థానా నాయకత్వంలో విశ్వసనీయమైన విద్యుత్ సేవలను కొనసాగిస్తూ, సమర్థవంతమైన గ్రిడ్ ఆపరేటర్ పాత్రను నిర్వహించడంలో స్పష్టమైన మార్గాన్ని ఏర్పాటు చేశారు" అని వైట్ హౌస్ తెలిపింది. విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలు, అణు జనరేషన్, ట్రాన్స్, హోల్‌సేల్ విద్యుత్, విద్యుత్, సహజ వాయువు వ్యాపారం, రిస్క్ మేనేజ్‌మెంట్ రంగాలలో అస్థానాకు విస్తృతమైన నాయకత్వ అనుభవం ఉంది.

మరో అడ్వయిజరీ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన ఇండో అమెరికన్ మధు బెరివాల్ 1985లో ఇన్నోవేటివ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఇన్ కార్పొరేషన్ (ఐఈఎం) ని స్థాపించారు.

ప్రస్తుతం ఆ సంస్థ ప్రెసిడెంట్ అండ్ సిఈఓగా కొనసాగుతున్నారు. ఐఈఎం యునైటెడ్ స్టేట్స్‌లో ఒక మహిళ నేతృత్వంలో కొనసాగుతున్న హోంల్యాండ్ సెక్యూరిటీ, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సంస్థ. భారత్‌తో తనకు చాలామంచి సంబంధాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బెరివాల్ నాయకత్వంలో యునైటెడ్ స్టేట్స్ అంతటా అతిపెద్ద ఉపశమన స్థితిస్థాపకత ప్రయత్నాలకు ఐఈఎం నాయకత్వం వహించింది.

# నేడు తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## దిశా నిర్దేశం చేయనున్న చంద్రబాబునాయుడు



అమరావతి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ఇన్ చార్జిలు, పొలిట్ బ్యూరో సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ దుశ్చర్యలను ఏవిధంగా ఎదుర్కోవాలి, విధ్వంసకర పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, సభ్యత్వ నమోదు, భవిష్యత్ వ్యూహాలపై అధినేత దిశానిర్దేశం చేస్తారు. ఉదయం 10గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగే ఈ సమావేశానికి కేంద్ర కార్యాలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

# మాయమాటలు ఆ పాప ప్రాణాలు తెస్తాయా జగన్ రెడ్డీ?

## ముఖ్యమంత్రికి లోకేష్ సూటి ప్రశ్న

అమరావతి: మామలా రక్షిస్తానన్న నీ మాయ మాటలు చిన్నారి సంధ్య ప్రాణాలు తీసుకువస్తాయా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ఆ గ్రామ సమస్యలపై కనీస దృష్టి సారించినా చిన్నారి సంధ్య మన మధ్య ఉండేది. అమ్మఒడి ఇస్తానంటూ అమ్మఒడిలో బిడ్డల ప్రాణాలు తీయడం న్యాయమేనా? విలీన మండ లాల్లో విషజ్వరాలతో జనం విలవిల్లాడుతున్నారు. ఆస్పత్రి లో పరీక్షలు కిట్లు, మందులు లేవు. చింతూరు ఏరియాలో ఇప్పటివరకూ నలుగురు మృతిచెందినా సర్కారులో చల నం లేదు. ముఖ్యమంత్రికి మానవత్వం అనేది ఏ మూలన ఉన్నా.. సంధ్యలాంటి మరో చిన్నారి బలి కాకుండా చర్య లు తీసుకోవాలని లోకేష్ కోరారు.

# రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టండి

## చిలకలూరిపేటలో టిడిపి ఆందోళన



చిలకలూరిపేట: పేద ప్రజలకు కేంద్రం అందించే రేషన్ బియ్యంలో అక్రమాలను అరికట్టాలని చిలకలూరి పేట తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా ఇతర దేశాలకు తరలించి సొమ్ము చేసుకోవడం, రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మరలా అమ్ముకోవడం ద్వారా వేల కోట్లు కుంభకోణానికి తెరలేపారని నేతలు దుయ్యబట్టారు. కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ తీరంలో బల్క్ డ్రగ్ పార్కు

# ప్రతిపాదనను విరమించండి!

- దీనివల్ల రైతులు, మత్స్యకారులకు తీరనినష్టం
- కేంద్రానికి మండలి ప్రతిపక్ష నేత యనమల లేఖ




కాకినాడ: కాకినాడ తీరంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖకు లేఖరాస్తూ కాకినాడలో ఏర్పాటు చేయబోయే డ్రగ్ పార్క్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. తీరంలో ఏర్పాటుచేసే ఈ పార్కు వల్ల రైతులు, మత్స్యకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. లేఖ కాపీలను జాతీయ హరిత ట్రిబ్యునల్, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారు. లేఖ సారాంశం ఇలా ఉంది.

కాకినాడలో సెజ్ ఏర్పాటు కోసం రైతుల నుంచి అప్పటి వైఎస్ ప్రభుత్వం 8,500 ఎకరాల భూమిని సేకరించింది. ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమ వల్ల మత్స్యకారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పారు. అయితే, అందుకు విరుద్ధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ అరబిందో రియాల్టీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కు ఫార్మా పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫార్మా పార్క్ ఏర్పాటు చేస్తే.. అది నేల, నీరు, వాయు, సముద్రం కలుషితమై రైతులు, మత్స్యకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఫార్మా పార్క్ ను వ్యతిరేకిస్తూ రైతులు, మత్స్యకారులు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారని యనమల తెలిపారు.

# పేదల బియ్యాన్ని కూడా వదిలిపెట్టని వైసిపి ప్రభుత్వం!

### పౌరసరఫరాల శాఖ మాజీమంత్రి పుల్లారావు ధ్వజం



చిలకలూరిపేట: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం కూడా వదిలి పెట్టడం లేదని ప్రత్తిపాటి అన్నారు. చిలకలూరిపేటలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలించి సొమ్ము చేసుకోవడం, రీసైక్లింగ్ చేసి అమ్ముకోవడం ద్వారా వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని దుయ్యబట్టారు.

పేదప్రజలు తినే బియ్యాన్ని కూడా వైసిపి నేతలు దోచుకోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో 1.47 కోట్ల రేషన్ కార్డులు ఉంటే... ప్రస్తుతం 1.44 కోట్లకు రేషన్ కార్డులను కుదించారు. వేల కోట్ల విలువైన రేషన్ బియ్యాన్ని విదేశాలకు అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతి రేషన్ కార్డుకు బియ్యం, పంచదార, 2 కిలోల కందిపప్పు, గోధుమపిండి, రాగులు, జొన్నలు ,ఉప్పు మహిళలకు శానిటరీ ప్యాడ్స్ అందించడం జరిగింది. పేద ప్రజలు పండగప్పూట ప్రతి ఇంటా పిండివంటలు చేసుకోవాలని సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక అందించాం. ఇందుకోసం ఏటా 1000 కోట్ల విలువైన సరుకుల కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి పండగకి సరుకుల కిట్లు లేవు. రేషన్ షాపుల సరుకులు లేవు, పేదలకు కేంద్రం ఇచ్చే బియ్యాన్ని కూడా పంపిణీ చేయడం లేదన్నారు. ఉచిత బియ్యాన్ని రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ పంపిణీ చేయాలని పుల్లారావు డిమాండ్ చేశారు.

# అరాచకపాలనపై పోరుకు వినాయకచవితి వేడుకలు వేదికకావాలి!

**• శాసనమండలి సభ్యుడు అశోక్‌బాబు**






పొన్నూరు: బ్రిటీష్ పరిపాలనలో అణిచివేతకు గురౌతున్న జాతిని జాగృతం చేసిన మహనీయుడు బాలగంగాధర్ తిలక్ బహిరంగ వినాయకచవితి వేడుకలకు శ్రీకారం చుట్టారని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు వ్యాఖ్యానించారు. నేడు జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు మరోసారి వినాయకచవితి వేడుకలను వేదికగా చేసుకుని పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గురువారం పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో శ్రీ గణేష్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50వ వినాయకచవితి వేడుకల్లో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్, టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ బుచ్చి రామ్‌ప్రసాద్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి లాంటి అన్యాయ పాలనను ఎదుర్కోవాలంటే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, త్యాగాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. పార్టీలోని అంతర్గత విభేదాలు పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రజల్ని నిండా ముంచారని, ప్రశ్నించిన వారిపై వేధింపులు, కేసులతో భయపెట్టి పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి చెందితే, నేడు తిరోగమనంలో పయనిస్తోందన్నారు. జగన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీ ఖచ్చితంగా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగుతోందని, ఒకవైపు దాడులు, మరోవైపు దోపిడీతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామంలోని ఎక్కడెక్కడో విదేశాలలో స్థిరపడిన పిల్లలు తిరిగి వచ్చి వినాయక చవితి వేడుకల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మనం ఎక్కడికి వెళ్ళినా మన మూలాలు మాత్రం మన గ్రామంలోనే ఉంటాయి. మన ప్రాంతంలో ఏం జరుగుతుందని భావోద్వేగాలు మన వాళ్లకు ఎప్పుడూ ఉంటాయి, మనం ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే అందరినీ రక్షిస్తుంది. ఆ ధర్మాన్ని కాపాడే ప్రక్రియలో మనందరం కూడా ఆ భగవంతుడి ఆశీస్సులు తీసుకొని ధర్మాన్ని కాపాడడానికి నడుము కట్టిన సైనికుల్లా పనిచేయాలని సూచించారు. యువకులు భాగస్వాములై తమ పాత్రను పోషించాల్సిన సమయం వచ్చిందని నరేంద్ర పేర్కొన్నారు. టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ బుచ్చిరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ సానుభూతిపరుల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అభివృద్ధి లేకపోయినా సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపట్ల ప్రజల్లో చర్చ జరగాలని, వాస్తవాలు ప్రజలకు వివరించేందుకు వినాయకచవితి వేడుకలు వేదికగా చేసుకోవాలని సూచించారు. విదేశాల్లో మీ పిల్లలు చదువుకోవాలని పంపించే వారికి ఎన్.ఆర్.ఐ టీడీపీ సెల్ అండగా ఉంటుందన్నారు. చదువుకునే విద్యార్థులు విదేశాల్లో అవసరమైన వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భక్త రాజేష్, ఎస్సీ సెల్ మాజీ సభ్యులు సుశీల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు.. పేదల కడుపు కొట్టొద్దు

**• అనపర్తిలో ఆందోళన నిర్వహించిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



అనపర్తి: ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు... పేదల కడుపు కొట్టొద్దు అంటూ అనపర్తి నియోజకవర్గ టీడీపీ నేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఇన్‌ఛార్జ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... ఇదేశ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహార భద్రత ప్రశ్నార్థకంగా తయారైంది. ఆహార భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది ఆ నిర్ణయాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఉచిత బియ్యం పేదలకు అందకుండా జగన్మోహన్ రెడ్డి చేయడం జరుగుతోందన్నారు. కరోనా సమయంలో పేదలందరికి ఉచిత బియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎంజీకేవై పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ 2022 నుండి పేదలకు ఉచిత బియ్యం ఇవ్వకుండా ఆగస్టు వరకు ఒక్కో కుటుంబానికి సగటున 700 రూపాయల చొప్పున 5 నెలలకు 3,500 రూపాయలను ఎగ్గొట్టారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిన తరువాత ఆగస్టు నుండి బియ్యం పంపిణీ మొదలుపెట్టిన కూడా కులం పేరుతో, ప్రాంతం పేరుతో రకరకాల కారణాలు చెప్పి రేషన్ కార్డులు తొలగించే ప్రక్రియకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. చివరికి పేదల నోటికాడ బియ్యాన్ని కూడా రూ.4 వేల కోట్లకు అమ్ముకుంటూ పేదల కడుపు కొట్టే పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి దిగజారిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామరెడ్డి, అనపర్తి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అర్జిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, అన్నవరం దేవస్థానం మాజీ మెంబర్ దేవానందరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర టీఎన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి రాజేశ్, అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబురావు, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధ, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్నబాబు, రామారెడ్డి, గంగిరెడ్డి, సత్తిరెడ్డి, ప్రకాష్, జాన్, మండలం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బియ్యం దోపిడీ రూ.7వేల కోట్లు

- 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బొక్కేసిన జె-గ్యాంగ్
- ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనం
- రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల నిరసనలు



అమరావతి: తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచిత రేషన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పేదలకు శాపంగా మారిన ప్రభుత్వం మాకొద్దు... పోవాలి జగన్... రావాలి చంద్రన్న అంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించారు. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అనుసరించి రాష్ట్రంలోని ప్రతి తెల్ల రేషన్ కార్డు దారునికీ ఉచిత బియ్యాన్ని అందించే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని జగన్ రెడ్డి అడ్డగోలుగా దోచేసి పేదల కడుపుకొడుతున్నారని ఆగ్రహించారు. జగన్ రెడ్డి అనుయాయుల ద్వారా అక్రమ మార్గాల్లో రీసైక్లింగ్ చేసి తమ సొంత వారి పోర్టుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేద వాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా అడుగులు వేశాం. కానీ నేడు ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడుస్తూ, పేదల తిండిని కూడా జగన్ రెడ్డి గ్యాంగ్ పందికొక్కుల్లా దోచేస్తున్నారు. కరోనా సమయంలో పేదలందరికీ ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం(PMGKAY) ఇచ్చే బియ్యాన్ని కూడా పక్కదారి పట్టిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రతి తెల్ల రేషన్ కార్డు దారుడికీ ఉచిత బియ్యం ఇస్తుంటే, జగన్ రెడ్డి మాత్రం కేంద్రం కార్డులకు మాత్రమేనంటూ పేచీలు పెడుతున్నారు. పేదలకు పంపిణీ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యంలో గత మూడేళ్లలో సుమారు రూ.5వేల కోట్ల విలువ చేసే 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జగన్ రెడ్డి గ్యాంగ్ దోచేసింది. ఇదే సమయంలో రేషన్ తీసుకోని వారికి రేషన్ కార్డులు మంజూరు చేసి, పేదలకు రేషన్ కార్డులు దూరం చేయడం ద్వారా దాదాపు రూ.2వేల కోట్ల విలువైన జగన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో మొత్తంగా రూ.7వేల కోట్లకు పైగా విలువైన రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, విదేశాలకు ఎగుమతి చేసి తినేశారు. 2018-19 లో టీడీపీ పాలనలో ఏపీ నుండి 18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అవ్వగా, 2020-21లో జగన్ రెడ్డి పాలనలో ఒక్క ఏడాదే 31.51 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశారు. టీడీపీ హయాంలో కంటే పంటల దిగుబడులు తగ్గాయని చెబుతూనే 13.50 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ బియ్యం ఎగుమతి చేశారు. పెరిగిన బియ్యం ఎగుమతుల్లో అధిక భాగం పేదలకు పంచకుండా దోచేసిన బియ్యమే.



**పేదలకు పంచాల్సిన బియ్యాన్ని వాలంటీర్ల ద్వారా కొనుగోలు**

పేదలకు పంచాల్సిన బియ్యాన్ని వాలంటీర్లు, రేషన్ పంపిణీ చేసే వాహన నిర్వాహకుల ద్వారా కొనుగోలు చేసి, వాటిని కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్, ఆయన తండ్రి, ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి భాస్కర రెడ్డి ఆధ్వర్యంలో పాలిషింగ్ కు అక్రమంగా పంపిస్తున్నారు. అలా పాలిష్ చేసి వాటిని కాకినాడ, కృష్ణపట్నం, చెన్నై, ముంబై పోర్టులకు తరలించి అక్కడ నుండి శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, సింగపూర్ సహా పలు ఆఫ్రికా దేశాలకు తరలిస్తున్నారని నేతలు పేర్కొన్నారు.

ఈ నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, నిమ్మకాయల చినరాజప్ప, కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీష్, గన్ని వీరాంజనేయులు, గౌరు వెంకటరెడ్డి, మల్లెల లింగారెడ్డి, గాల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, ఇంచార్జిలు బొడ్డేపల్లి చిరంజీవులు, గిడ్డి ఈశ్వరి, బగ్గు రమణమూర్తి, పత్తివాడ నారాయణస్వామి, బేబినాయన, కోళ్ల లలితకుమారి, కోరాడ రాజాబాబు, బత్తుల తాతయ్యబాబు, పివిజి కుమార్, ప్రగాడ నాగేశ్వరరావు, ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ, వనమాడి కొండబాబు, రెడ్డి సుబ్రమణ్యం, దాట్ల సుబ్బరాజు, ఆయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, బండారు సత్యానందరావు, బూరుగుపల్లి శేషారావు, పొత్తూరి రామాంజనేయరాజు, వలవల బాబ్జీ, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, బూరగం శ్రీనివాసరావు, జయమంగళ వెంకటరమణ, రావి వెంకటేశ్వరరావు, కాగిత కృష్ణప్రసాద్, కొనకళ్ల నాని, వరలవాడ అరవిందబాబు, బుద్దా రాజశేఖర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, అరేపాగు ప్రభాకర్, ప్రభాకర్ చౌదరి, పల్లె రఘునాథ్ రెడ్డి, అమీర్ బాబు, బి.వేష్ రెడ్డి, కురుగుండ్ల రామకృష్ణ, సుగుణమ్మ, రాష్ట్ర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరదను అంచనా వేయడంలో అధికారులు విఫలం

- గుండ్లకమ్మ ప్రాజెక్టు విరిగిన గేటు
- అధికారులు దృష్టి సారించాలని గొట్టిపాటి రవికుమార్ సూచన



అద్దంకి: వరదను అంచనా వేయడంలో అధికారులు పూర్తి విఫలం చెందారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వస్తున్నా విషయాన్ని అధికారులు అంచనా వేయడంలో పూర్తి వైఫల్యం చెందారని, ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకోవడం వలన ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. వరద ఉధృతికి గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడవ గేటు అడుగుభాగం విరిగి నీటిలో కొట్టుకుపోవడం వలన, ప్రాజెక్టులోని నీరు వృధాగా సముద్రంలోకి వెళుతోందని దీని వల్ల రాబోయే రోజుల్లో వ్యవసాయానికి నీరందక పెను ప్రమాదం ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. గేటు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టకపోతే రైతాంగానికి ఖరీఫ్ సాగుకు అందుబాటులో ఉన్న దాదాపు 3వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసే ప్రమాదం నెలకొందని చెప్పారు. ప్రాజెక్టుకు వరద నీరు వస్తున్న నేపథ్యంలో నీరు వృధా పోకుండా అధికారులు అప్రమత్తతో ఉండి ఉంటే నీరు వృధాగా పోయేందుకు అవకాశం ఉండేది కాదని. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే గేటు స్ప్రింగ్‌లు దెబ్బతిని గేటు విరిగి పోవడానికి కారణమన్నారు. జలాశయం నుండి నీరుపోతుండటంతో అందులో ఉన్న మత్స్య సంపద పోయి, మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యంవీడి నిరంతరం పర్యవేక్షణ చేయాలని, నీరు వృధా పోకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

# ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు... పేదల కడుపు కొట్టొద్దు


పాలకొల్లులో నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

- రేషన్ బియ్యం మాటున భారీ కుంభకోణం
- బియ్యం అక్రమ రవాణాపై టీడీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- కేంద్రం ఇచ్చే బియ్యాన్ని మింగేస్తున్న వైసీపీ గద్దలు
- తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేసిన టీడీపీ నేతలు

అమరావతి: కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం భారీఎత్తున ఆందోళనలు నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా తాహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టింది. పేదలకు బియ్యం పంపిణీ చేయాలంటూ అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి నేతృత్వంలో నిరసనకు దిగారు. బడుగు జీవుల పొట్టగొట్టి... కేంద్రం ఇచ్చే బియ్యాన్ని వైసీపీ నేతలు మింగేస్తున్నారని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం అక్రమ రవాణాను నిరసిస్తూ విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్‌లోని రేషన్ దుకాణం నుంచి తాహశీల్దార్ కార్యాలయం వరకు తెలుగుదేశం శ్రేణులు ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయకత్వంలో అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. బియ్యం అక్రమాలపై చర్యలు కోరుతూ నరసరావుపేట పార్టీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవిందబాబు కార్యకర్తలు కలిసి తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా చీరాల శివాలయం సమీపంలోని రేషన్ దుకాణం వద్ద తెలుగుదేశం నాయకులు ఆందోళనకు దిగారు. ఉచిత బియ్యం అక్రమ రవాణాపై చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరులో తెలుగుదేశం శ్రేణులు నిరసన తెలిపింది. వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లేందుకు పౌరసరఫరాల అధికారులు అందుబాటులో లేకపోవడంతో గోడకు వినతిపత్రం అంటించారు. ఏలూరు తాహశీల్దార్ కార్యాలయం వద్ద కార్యకర్తలతో కలిసి బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు... పేదల కడుపు కొట్టొద్దు... అంటూ పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నేతృత్వంలో భారీ మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నేతృత్వంలో ర్యాలీ చేశారు. రేషన్ బియ్యం అక్రమాలపై ముమ్మిడివరం తాహశీల్దార్ కార్యాలయం వద్ద తెలుగుదేశం నాయకులు ఆందోళనకు దిగారు. రేషన్ బియ్యం దోచేస్తున్నారంటూ విజయనగరం, అనకాపల్లి, పాయకరావుపేట, శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట, ఆముదాలవలస, బూర్జ, పాడులో తాహశీల్దార్ కార్యాలయం వద్ద తెలుగుదేశం నాయకులు ఆందోళనలు చేపట్టారు.

గిద్దలూరు: పేదలకు కేటాయించిన బియ్యాన్ని సైతం జగన్ అండ్ కో దోచుకోవడం దారుణమని, రేషన్ బియ్యం ఇతర దేశాలకు తరలిస్తూ అక్రమ వ్యాపారాన్ని నిరసిస్తూ గురువారం టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మద్దులూరి కోటయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోన వెన్నపరెడ్డులు, జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా(ఎస్టీఆర్), మండల ఎస్సీ సెల్ నాయకులు సిరివెళ్ల రవికుమార్, శేఖర్,మండల నాయకులు రెహ్మాన్, జిలాని, జెడి బాబు, ఇబ్రహీం చిన్న కంభం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలవల ప్రసాద్, మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు జూనియర్ గౌస్ మహబూబ్ బాషా, సయ్యద్ అక్బర్ బండి మాబు భాష మునిసిపల్ వార్డ్ మెంబర్ భాషావలితదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లి: జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారం ప్రతి పౌరుడికీ ఆకలి తీర్చడం ప్రభుత్వాల యొక్క విధి. అయితే గత కొంత కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహార భద్రతా చట్టానికి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నారని. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని పంపిణీ చేయకుండా ఆహార భద్రతా చట్టాన్ని దెబ్బతీస్తున్నారని, రాష్ట్ర టీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటపల్లి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు అన్ని విభాగాల అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్‌పై సెప్టెంబర్ 1వ తేదీన నిరసన కార్యక్రమం


పొందూరు: పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా ఇతర దేశాలకు తరలించి సొమ్ము చేసుకోవడం, రేషన్ బియ్యంను రీసైక్లింగ్ చేసి మరలా అమ్ముకోవడం ద్వారా వేల కోట్ల కుంభకోణానికి వైసీపీ నేతలు తెర తీశారని పొందూరు టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా అమ్ముకోవడాన్ని నిరసిస్తూ పొందూరు మండలంలో రేషన్ షాపు ముందు పార్టీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్ళి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూన సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ చిగిలిపల్లి రామమోహన్‌రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, బలగ


ఆముదాలవలసలో కూన రవి నిరసన

శంకర్ భాస్కర్, తెలుగు యువత అధ్యక్షులు, అనకాపల్లి చిన్నరంగ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: పేదలబియ్యాన్ని అక్రమ వ్యాపారం చేస్తున్న వైసీపీ నాయకులను శిక్షించాలని అచ్చంపేట మండల కేంద్రంలో టీడీపీ నేతల ఆందోళన వ్యక్తం చేశారు. పెదకూరపాడు నియోజకవర్గం కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల అచ్చంపేటలో శ్రేణులు స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇయుప్రదం చేశారు.

పాడేరు: గత కొంత కాలంగా రాష్ట్రంలో ఆహార భద్రతా చట్టానికి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పాడేరు, జి.మాడుగుల మండలాల నేతలు సుండుపల్లి గ్రామంలోని డీఆర్ డిపో వద్ద గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తాశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. తెల్ల రేషన్ కార్డు గల పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని పంపిణీ చేయడంలేదని ఈశ్వరి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2022 నుంచి ఉచిత బియ్యం పంపిణీని నిలిపివేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల మేరకు ఆగస్టులో ఉచిత బియ్యం పంపిణీకి సిద్ధపడినప్పటికీ ఎన్ఎఫ్ఎస్ఏ కార్డుదారులకు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అనుసరించి రాష్ట్రంలోని


ఏలూరులో చింతమనేని ఆధ్వర్యంలో నిరసన

# ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు... పేదల కడుపు కొట్టొద్దు



మామిడికుదురులో

ప్రతి తెల్లరేషన్ కార్డుదారునికి ఉచిత బియ్యం ఇవ్వాలని కోరారు.

పేదల బియ్యం అక్రమమార్గంలో విదేశాలకు ఎగుమతి

డోన్: తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని వైసీపీ నేతలు కొందరు అక్రమ మార్గాల్లో విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ఆరోపించారు. ఈ విషయమై డోన్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరసన తెలిపారు. డోన్ ఎమ్మార్వోకు ఒక మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సీఎం. శ్రీనివాసులు, డోన్ మండలం అధ్యక్షుడు సరింక్ర శ్రీనివాసులు యాదవ్, టీడీపీ నేతలు గండికోట రామ సుబ్బయ్య, సుధాకర్, మిద్దేపల్లి గోవిందు, సికిందర్ రెడ్డి, సీలం ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దోచుకుంటున్న వైసీపీ నేతలు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు

విజయవాడ: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతిదాన్ని అక్రమంగా దోచుకుంటూ వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో అవకతవకలపై పటమట తూర్పు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రాజేష్ కు వినతిపత్రం అందజేశారు. పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత రేషన్ బియ్యాన్ని సైతం వైసీపీ నేతలు దోచుకుంటున్నారని గద్దె రామమోహన్ విమర్శించారు. పేదలకు ఇచ్చే బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని చెప్పారు. సారా తయారీకి ఉపయోగించే మొక్కజొన్న ధర ఎక్కువగా ఉన్నందున తక్కువ ధరకు దొరికే రేషన్ బియ్యాన్ని వాటి తక్కువ ఖర్చుతో సారాను తయారు చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. కేవలం రేషన్ బియ్యం ద్వారా సుమారు 7 వేల కోట్ల రూపాయలు కాజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్. ఫిరోజ్, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, దాసరి గాబ్రియేలు, ఇస్రం దానియేలు తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి రూ.వేల కోట్ల దోపిడీ**

విజయవాడ: రాష్ట్రంలోని పేదలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యాన్ని వైసీపీ నేతలు రీసైక్లింగ్ చేసి మళ్లీ అమ్ముకోవడం ద్వారా వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు విమర్శించారు. రేషన్ బియ్యం అవకతవకలపై విజయవాడ సింగ్ నగర్ లోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద టీడీపీ నేతలు నిరసన తెలిపారు. అనంతరం నార్త్ ఎమ్మార్వో దుర్గా ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారం ప్రతి పౌరుడి ఆకలి తీర్చటం ప్రభుత్వాల విధి అని అయితే, కొంతకాలంగా రాష్ట్రంలో ఆహార భద్రతా చట్టానికి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నేతలు బెజ్జం జయపాల్, దాసరి ఉదయ శ్రీ, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వైసీపీ నేతలు

**టీడీపీ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి భువనేశ్వర్ ప్రసాద్**

నెల్లూరు: ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఉచిత బియ్యాన్ని వైసీపీ నేతలు పక్కదారి పట్టించి అమ్ముకుంటూ రూ.7 వేల కోట్ల దోచేశారని టీడీపీ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి భువనేశ్వర్ ప్రసాద్ మండిపడ్డారు. ఉచిత బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్బన్ తాశీల్దార్ కు టీడీపీ నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంపిన ఉచిత బియ్యాన్ని ప్రభుత్వంలోని దొంగలు అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన సామాన్యులు అందరికీ ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షురాలు రేవతి, మాజీ కార్పొరేటర్ మామిడాల మధు, దశ్శి ప్రసాద్, ప్రశాంత్, వెంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో

తణుకు: పేదలకు పంపిణీ చేసే ఉచిత బియ్యాన్ని వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించి దోచుకుంటుందని తణుకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ అరిమిల్లి రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిరసన కార్యక్రమం నిర్వహించిన నేతలు స్థానిక ఎమ్ఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతపురంలో



పోలవరంలో



గన్నవరంలో



తణుకులో



ఏలూరులో



కాకినాడలో

# రేషన్ బియ్యం అక్రమాలపై తిరగబడ్డ తెలుగు తమ్ముళ్లు


ఆముదాలవలసలో


చిలకలూరిపేటలో


గూడూరులో


అచ్చంపేటలో


పెనుమూరులో


గుంతకల్లులో


అనంతపురం అర్బన్


జీడీ నెల్లూరులో


ఐల్లావరంలో


అవనిగడ్డలో


గిద్దలూరులో


జమ్మలమడుగులో


రాట్రాయిలో


గుడిపాల చిత్తూరులో


వెంకటగిరిలో

# అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి


కలికిరిలో


నరసన్నపేటలో


పెడనలో


కవిటిలో


పలాసలో


పీలేరులో


కైకలూరులో


పాద్మంలో


పొందూరులో


కొడుమూరులో


పాద్మంలో


రాజంపేటలో


మందసలో


పాతపట్నంలో


రాయచోటిలో

# రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేత


సత్తెనపల్లిలో


శ్రీకాళహస్తిలో


ఉంగుటూరులో


సోంపేటలో


అంబాజీపేటలో


తునిలో


శ్రీకాళహస్తిలో


తంబళ్లపల్లిలో


[illegible]


పోలాకి మండలంలో


శ్రీకాకుళంలో

## అక్టోబర్ చివరి నాటికి టిడ్కో ఇళ్లు కేటాయించాలి

● లేదంటే అమరణ నిరాహార దీక్షకు దిగుతా: ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేట: అక్టోబర్ చివరి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయించాలని లేదంటే మండపేటలో అమరణ నిరాహార దీక్షకు దిగుతానని టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వెల్లడించారు. మండపేటలో మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమస్యలను పక్కదారి పట్టించే విధంగా వ్యవహరించడం బాధాకరమని, 4064 మంది లబ్ధిదారుల సొంతింటి కలను నెరవేర్చమని కోరితే కాకి మజిలీ కథలే చెబుతూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తే ఒక్క మండపేట ప్రాంతంలోనే ఎమ్మెల్సీ తోట అభ్యంతరం తెలుపుతున్నారని విమర్శించారు. గతంలో తాను 15 రోజులలో ఇచ్చేస్తానని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారని ఆ మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని స్పష్ట పరిచారు. పనులు పూర్తయిన తర్వాత దానికి సంబంధించిన సొమ్ములు ఎవరిస్తారని, మున్సిపాలిటీ అయితే కౌన్సిల్ తీర్మానం చేయించాలని లేదా ప్రభుత్వం అయితే కలెక్టర్ చేత లిఖిత పూర్వకంగా హామీ ఇస్తానంటే టిడ్కో పెండింగ్ పనులు పూర్తి చేసి ఇస్తానని ఆనాడే చెప్పిన విషయాన్ని జ్ఞాపకం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లాలోను, రాష్ట్రంలోనూ అనేక ప్రాంతాల్లో లబ్ధిదారులకు అప్పగించేస్తుంటే ఇక్కడే ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులదే లోపంగా కనబడుతుందని ఆరోపించారు. ఇళ్ల విషయంలో ఏ పెండింగ్ లేదన్నారు. ఏది ఏమైనా అక్టోబర్ నెలాఖరులోగా ఇవ్వకపోతే నవంబర్ 1న ప్రజల కోసం అమరణ దీక్ష చేపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కాటిన కాశీ విశ్వనాథం, కాళ్ళకూరి స్వరాజ్య భవాని, యరమాటి గంగరాజు, టీడీపీ నాయకుడు చింతలపూడి సత్తిబాబు, గుండు తాతరాజు పాల్గొన్నారు.

# ఏపీలో నేరాలు పెరిగాయి ప్రభుత్వ దృష్టి మాత్రం అటు లేదు



## ఏపీలో మహిళకు ఏదీ రక్షణ?

**అబలలపై రోజుకు 49 అఘాయిత్యాలు**

- 2021లో 17,752 నేరాలు
- 18,481 మంది బాధితులు
- 1,204 మందిపై అత్యాచారం
- వారిలో 614 మంది బాలికలే
- 956 హత్యలు, 835 కిడ్నాప్‌లు
- 100 పొప్పున పెరుగుదల

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలో వెల్లడి


## అత్యధిక నేరాల రేటు కలిగిన రాష్ట్రాల జాబితాలో ఏపీకి ఆరోస్థానం

## గతంలో పదమూడో స్థానం

## ఏపీలో మహిళకు ఏదీ రక్షణ?



## అయినా ప్రభుత్వ దృష్టి తెలుగుదేశం నేతలు, ప్రభుత్వ ఉద్యోగుల సాధింపు పైనే


తెలుగు ప్రజల భాగ్యరేఖను
మలుపుతిప్పిన దార్శనికుడు
CM27
పాలనకు అభివృద్ధి అనే బ్రాండ్ అద్ది,
పాలకుడికి విజన్ అనేది అవసరమని చెప్పి
పాలించడం అంటే... ఈరోజు అధికారం చెలాయించడం కాదు..
రేపటి తరానికి అన్నీ సమకూర్చగలిగేలా అధికారాన్ని
వినియోగించడం అని నిర్వచించిన దార్శనిక నేత
నారా చంద్రబాబునాయుడు గారు
మొదటిసారిగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి
నేటికి సరిగ్గా 27 సంవత్సరాలు.